విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మంగళవారం 30, ఏప్రిల్ 2024 | 4పేజీలు



రాజ్యాంగ సవరణతో

ఓటు హక్కు వయస్సు తగ్గింపు

- నాడు 21 ఏళ్లు, నేడు 18 ఏళ్లు

విశాలాంధ్ర – కొండాపురం : 1950లో ఏర్పాటైన కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఏడు దశాబ్దాల కాలంలో అనేక సంస్కరణలు చేపట్టింది. తొలుత పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థికి ఒక్కొక్క బ్యాలెట్ పెట్టె పెట్టేవారు. నేడు బ్యాలెట్ పేపర్ల స్థానంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఉపయోగిస్తున్నారు. అలాగే మనం వేసిన ఓటు సరిగా పడిందో లేదో తెలుసుకునేందుకు వీవీ ప్యాట్ యంత్రాలు ప్రవేశపెట్టారు. 1951- 52 తొలి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయడానికి కనీస వయస్సు 21 సంవత్సరాలుగా ఉండేది. 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగంలోను ఓటరు కనీస వయసును 21 ఏళ్లుగా పేర్కొన్నారు. అయితే 1988లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో 61 వ రాజ్యాంగ సవరణ ద్వారా దేశంలో లోక్‌సభ మరియు శాసనసభ ఎన్నికల్లో ఓటు వేసే ఓటరు కనీస వయస్సును 18 ఏళ్లకు తగ్గించారు. దీంతో ఎక్కువమంది ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు అయ్యేందుకు అవకాశం కలిగింది.

జగన్ జనాన్ని నమ్ముకున్నాడు:కాకాని

విశాలాంధ్ర–ముత్తుకూరు: మే నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను నమ్ముకున్నాడని, చంద్రబాబు నాయుడు పార్టీలను నమ్ముకున్నాడని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారం సోమవారం మండలంలోని రంగాచార్యుల కండ్రిగ, జంగాల కండ్రిగ, బ్రహ్మదేవుం , ఈదుల వారి పాలెం, లింగాయపాలెం, పొట్టెంపాడు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు నాయుడు రైతులను, మహిళలను మోసం చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయాడు అన్నారు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తన వల్ల మీ కుటుంబంలో మంచి జరిగి ఉంటే తనకు ఓటు వేయాలని ఆయన కోరుతున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు చంద్రబాబు నాయుడు మత విద్వేషాలను రెచ్చగొట్టే బిజెపి తో గుర్తు పెట్టుకున్నాడని, అందువల్ల అధికారంలోకి వచ్చాక మైనార్టీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కరోనా కష్టకాలంలో నేను నియోజకవర్గాన్ని వదిలిపెట్టకుండా సుమారు మూడు కోట్ల రూపాయల నిత్యవసర వస్తువులను ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. అదే సమయంలో సోమిరెడ్డి నియోజకవర్గంలో ఎక్కడ పర్యటించలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారం రావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, సర్పంచులు విందోటి సుధాకర్, దువ్వూరు హరిక రెడ్డి, అన్న బత్తిన కృష్ణవేణి, నాయకులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, పార్లపల్లి జనార్దన్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, కట్ట సుబ్రహ్మణ్యం, మస్తాన్, జమీల్ భాష, బషీర్ భాష, సాయి రెడ్డి, జెట్టి శ్రీనివాసుల రెడ్డి, మోహన్ రెడ్డి, చేం, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, రాగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మేడేను విజయవంతం చేయాలి:ఏఐటియుసి, సిపిఐ

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: ప్రపంచవ్యాప్తంగా కార్మికులు అత్యంత ఘనంగా జరుపుకునే కార్మికుల పండుగ మేడేను విజయవంతం చేయాలని ఏఐటి యుసి, సిపిఐ నాయకులు కార్మికులకు పిలుపు ఇచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్య దర్శులు మురళీకృష్ణ, వై ఆనంద్ మోహన్ లు మాట్లాడుతూ నిరంతరం కార్మికులు పడుతున్న కష్టాల పరిష్కారం కోసం చికాగో నగరంలో ఆనాటి పెట్టుబడిదారులకు వ్యతిరే కంగా కార్మికులు తమ రక్తంతో దుస్తులను ఏర్పాటు చేసి తిరుగుబాటు చేసిన సందర్భ ంగా ఆ పర్వదినాన్ని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ప్రతి సంవత్సరం మే 1న మేడేగా నిర్వహించుకుంటున్నారని అన్నారు. ఆ స్ఫూర్తితో నేటి వరకు దశాబ్దాలుగా కార్మికులు తమ హక్కుల సాధన కోసం నిరంతర ఉద్యమిస్తున్నారని అన్నారు. ఈనాటి సామ్రాజ్యవాద ధోరణి వలన కార్మికుల బతుకులు రోజురోజుకీ దిగజారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు చట్టాలు అమలు చేస్తూ కుట్రలు చేస్తున్నాయని అన్నారు. వాటిని తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా కార్మిక లోకం పై ఉందని అన్నారు. సిపిఐ, ఏఐటియుసి నిరంతరం కార్మికుల పక్షాన ఆలు పెరగని ఉద్యమాలు చేస్తున్నాయని అన్నారు. ఐక్యంగా కార్మికుల తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలిపించారు. ఇదే తరుణంలో మేడేను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఎం.లక్ష్మీనారాయణ, ఉప్పుటూరు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి పరువు తీసేసిన కాకాణి: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : 80కి పైగా గ్రామాలకు తాగునీరు అందించే పథకాలను బీడు పెట్టిన పెద్దమనిషిప్రతి మండలంలోనూ కాకాణిఅరాచకాలుశ్రుతిమించాయి మాహయాంలో పరిశ్రమలుతీసుకొచ్చి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాం. ఇప్పుడంతా రివర్స్ గిరిజనుల భూములను ఫ్యాక్టరీలకు అమ్ముకుని కోట్ల రూపాయలు జేబులు వేసుకున్న కాకాణి అనిసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారునేను ఏ పని చేసినా సర్వేపల్లికి పేరుప్రతిష్టలు తెచ్చేలా చేశాను.ఏరోజూసర్వేపల్లి పరువు తీసే పనులను చేయలేదు.వైసీపీ పాలనలో ఆక్వా రైతులకు తీరని అన్యాయం చేశారు. జోన్, నాన్ జోన్ పేర్లతో ఎప్పుడూ లేనంతగా విద్యుత్ చార్జీలను ఎడాపెడా పెంచి ఆక్వా రైతులను బాదేశారు గతంలో ఉచితంగాఇచ్చిన ట్రాన్స్ ఫార్మర్లకు ఈ రోజులక్షల రూపాయలుచెల్లించాల్సిన పరిస్థితి ఇప్పటిందని సోమిరెడ్డి అన్నారు.తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రాగానే సర్వేపల్లి నియోజకవర్గానికి మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయి సర్వేపల్లి నియోజకవర్గ వాసులమని తలెత్తుకుని గర్వంగాచెప్పే పరిస్థితులు తీసుకొస్తానని మాటిస్తున్నాను, మే 13న జరిగే ఎన్నికల్లో నన్నుఎమ్మెల్యేగా, వెలగపల్లి వరప్రసాద్ ను ఎంపీగా గెలిపించాలని ప్రార్థిస్తున్నాను. వెంకటాచలం మండలం సర్వేపల్లి, తోటపల్లి గూడూరు మండలం విలుకానిపల్లిలో ఎన్నికల ప్రచారం సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కి బ్రహ్మరథం పట్టి ఆత్మీయతతో ఆశీస్సులు అందించిన విలుకానిపల్లి, సర్వేపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పొంగూరులో ఆనం, పనబాక లక్ష్మి

ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర –నెల్లూరు: మండల పరిధిలోని పొంగూరు పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలలో ఆత్మకూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పంచాయతీ పరిధిలోని పొంగూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆనం, పనబాకకు స్థానిక మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అందరితో కరచాలనం చేస్తూ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను ఆనం రామనారాయణ రెడ్డి అభ్యర్థించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుంచి మేకపాటి కుటుంబం మండలానికి ఎం చేసిందని అన్నారు. అభివృద్ధి చేయడం వాళ్లకు చేతకాదని మండలంలో ఎన్నో పనులు పెండింగ్ లో ఉంటే వాటిని పూర్తి చేయకపోగా మండలాన్ని అభివృద్ధి కి ఆమడదురంలో పెట్టారన్నారు.10 సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన హై లెవెల్ కెనాల్ పనులను పట్టించుకున్న దాఖలు లేవని సోమశిల జలాలతో మర్రిపాడు మండలం సస్యశ్యామలం చేయాలన్న కోరిక మేకపాటి కుటుంబానికి లేదని విమర్శలు చేశారు. అనంతరం పల్లిపాడు,కేతిగుంట గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ మాట్లాడుతూ ఆనం రామనారాయణ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ గ్రామాలలో కనిపిస్తున్నాయని

2

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం టిడిపి

- ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర – కావలి : అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం తెలుగుదేశం పార్టీ అని, ఇంతవరకు అభివృద్ధి జరిగింది తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని, జరగబోయేది కూడా తెలుగుదేశం పార్టీతోనే అని, వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడా అభివృద్ధి జరగలేదని ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని 9, 10 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు పూల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఆదుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, యువతకు ఉద్యోగాలు రావాలన్నా, రైతులు కష్టాలు తీరాలన్నా, భావితరాలకు భవిష్యత్ రావాలన్నా మహిళలకు అండగా ఉండే నాయకుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆరాచకాలు, దోపిడీలు, దుర్మార్గాలకు అంతులేదని, అభివృద్ధి చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహించారని అన్నారు. కావలి లో ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదన్నారు. సుఖ శాంతులు, శాంతి భద్రతలు, ప్రశాంతత ఉండాలంటే తెలుగుదేశం ప్రభుత్వం

2లో

ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి) 10 సంవత్సరాలుగా మేకపాటి కుటుంబికులు మంత్రి, ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి మరచారని, మండలానికి సరైన సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. నందవరం - ఉదయగిరి తారు రోడ్డు నిర్మాణం తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు పూర్తి చేయడం జరిగిందని ఇప్పుడు ఈ రోడ్డు దుస్థితి గుంతలు మయం కాగా 10సంవత్సరాలుగా అధికారంలో ఉండి పలుపదవులు అనుభవించి పట్టించుకున్న పాపాన లేదని విమర్శించారు.తెలుగుదేశం దేశం పార్టీ ప్రజలకోసం సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశ పెట్టిందని చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అరికట్ల జనార్దన్ నాయుడు, మందాడి శ్రీనివాసులు నాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, శాఖమూరి నారాయణ, గంగినేని శ్రీనివాసులు నాయుడు, పెంచెలరెడ్డి, శివయ్య, రవణయ్య, రాములు,బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం టిడిపి

(మొదటి పేజీ తరువాయి)అవసరం ఉందన్నారు. కావలి పట్టణాన్ని గంజాయికి కేంద్రంగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబు రావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, అంచిపాక కమల, పూనూరు మాధవి, జనసేన కావలి పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విఠల్, తోట శరన్, వార్డు ముఖ్య నాయకులు ఆత్మకూరు నాగరాజు, మేడికొండ సుకుమార్, వల్లూరి వెంకట కిరణ్ కుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, ఆసిఫ్, హఫీజ్, అల్ హర్, మస్తాన్, గోపి, మాజీ కౌన్సిలర్ బిట్రగుంట శివకుమార్ కోట రమేష్ పసుపులేటి పద్మ తెలికేపల్లి మల్లికార్జున, మోహన్ రెడ్డి, కోవూరు వెంకటనారాయణ, మన్సూర్, పద్మావతి శ్రీదేవి, జనసేన నాయకులు తోట శరన్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలిపోయిన నియంత్రికలు సత్వరమే మార్చాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విద్యుత్ భవన్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాలిపోయిన నియంత్రికలు సత్వరమే మార్చాలని ఆదేశించారు. కాలిపోయిన నియంత్రి కలను రైతులను ఇబ్బందికి గురిచేయకుండా నిర్దేశిత సమయం ప్రకారం మరమ్మతులు చేపట్టి అందజేయాలన్నారు. అధికారులు సిబ్బంది రైతుల సమస్యలపై స్పందించి సకాలంలో ట్రాన్స్ఫార్మర్ ఫీజులు వేయడం, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్స్ లను మార్చడం వంటి తదితర పనులపై దృష్టి సారించాలని ట్రాన్స్ఫార్మర్ల వైఫల్యాల వలన కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని తెలిపారు. అధిక ఎండల కారణంగా విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్సరఫరాకు దృష్టి సారించాలన్నారు. ఎలక్షన్ టైం దగ్గరికి వస్తుంది కాబట్టి నిర్దేశించిన పోలింగ్ బూత్ ల వద్ద ట్రాన్స్ ఫార్మర్లు, లైన్లను ముందస్తుగా మరమ్మతులు చేసుకొని అంతరాయం లేని నిరంతర విద్యుత్ అందించుటకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

కోవూరులో ప్రసన్నకు పరాభవం తప్పదు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కోవూరులో వైసిపి టు టిడిపి కొనసాగుతున్న వలస సీరీస్ చూస్తుంటే ప్రసన్న గెలవడం వైసిపి వాళ్ళకగ్గాడా యిష్టం లేనట్టుంది. లీడర్లు వందల సంఖ్యలో కార్యకర్తలు ప్రశాంతమ్మ సమక్షంలో ఫ్యాను పార్టీకి బై బై చెప్పేసి సైకిలెక్కేస్తున్నరు. ఇందుకూరుపేట్ మండలం దేవిస్ పేట పంచాయితీ ఉప సర్పంచ్ తన్నీరు మధుబాబు ఆధ్వర్యంలో స్థానిక వైసిపి నాయకులతో పాటు 50 మంది కార్యకర్తలు కోవూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. దేవిస్ పేట పంచాయితీ 1 వార్డు సభ్యులు కాదూరు వెంకట రమణయ్య తమ్మిరెడ్డి రమణయ్య, నెల్లూరు శ్రీనివాసులు, రవీంద్రబాబు, బ్రహ్మయ్య, తన్నీరు రవి, తదితరులకు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పని చేసేవారికి గుర్తించి తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో కొచ్చాక అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో తిరిగి ప్రజలకు వివరించాలని కోరారు టిడిపి తీర్థం పుచ్చుకున్న నేతలు మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతిరెడ్డిని నెల్లూరుఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

విశాలాంధ్ర-జలదంకి: ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని జలదంకి మండలం ప్రజలకు జలదంకి ఎస్సై ఆదిలక్ష్మి భరోసా కల్పించారు. సోమవారం మండల కేంద్రమైన జలదంకి, ఎల్ ఆర్ అగ్రహారం, గోపన్నపాలెం, గట్టుపల్లి, చిన్న క్రాక, కోదండరామపురం గ్రామాలలో పోలీస్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

కూరగాయల మార్కెట్లో

టిడిపి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : మేం అధికారంలోకి రాగానే.నెల్లూరు నగరం మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న ఏసీ కూరగాయల మార్కెట్లో వాటర్ సమస్యను పరిష్కరిస్తామనిమాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యాపారస్తులందరికి హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్రెడ్డిలతో కలిసి పర్యటించారు. ముందుగా వారికి వ్యాపారస్తులందరూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మార్కెట్లోని ప్రతీవ్యాపారస్తుడిని పలకరిస్తూవారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2024లో వచ్చేది మన ప్రభుత్వమేనని రాగానే మార్కెట్లో వాటర్ సుస్యతోపాటు ఇంకా ఏ సమస్యలున్నా మీ అందరితో చర్చించి పరిష్కరిస్తామని నారాయణ హామీ ఇచ్చారు. వ్యాపారస్తులందరితో కూర్చొని మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వాటిని కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని మీ అందరికి తెలిసిందేనన్నారు. ప్రభుత్వానికి మంచి చేద్దామనగాన్ని డెవలప్ చేద్దామా అన్న ఆలోచనే లేదన్నారు. ఈ సారి ఖచ్చితంగా 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రాగానేహోల్ సేల్ వ్యాపారస్తులందరికి బయట మార్కెట్ ఏర్పాటు చేయగలిగితే అది మంచి అవుతుందన్నారు. అధికారంలోకి రాగానే మార్కెట్లోని వ్యాపారస్తులందరితో చర్చించివారి సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వ్యాపారాలు బాగా జరగాలంటే అభివృద్ధి ఉండాలన్నారు. అందుకు చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు మే13నజరిగేఎన్నికల్లోప్రజలు,వ్యాపారస్తులందరూ సైకిల్ గుర్తుపై ఓటేసిఎంపీగానన్ను, సిటీఎమ్మెల్యేగా నారాయణను, రూరల్ ఎమ్మెల్యేగా శ్రీధర్రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.

సామాన్యులతో మమేకమవుతున్న బుర్రా మధుసూదన్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: రోడ్డు పక్క టీ కొట్టులో టీ తాగుతూ అక్కడ గుమ్మి కూడిన సామాన్య ప్రజలను ఏంటన్న సంగతులు అని ఆప్యాయంగా పలకరించినప్పుడు మనలాంటి సామాన్యుడైతే కదరా మన కాడికి వచ్చింది అని అక్కడ చేరిన ప్రజలు అనుకోవటం విశేషం. టీ కొట్టు యజమానితో రోజుకి ఎంత అమ్ముతావు అన్న కూలి గిట్టుబాటు అవుతుందా అన్నప్పుడు కష్టం తప్ప ఫలితం ఉంటలేదన్న షాపులు పెరిగాయి మొబైల్ గా టీ అమ్మే వాళ్ళు పెరిగారు, అందువలన కొంత గిరాకి తగ్గిన మాట వాస్తవం అని ఆ టీ కొట్టు యజమాని కం వర్కర్ ఆవేదన వెళ్ళబుచ్చారు. దారిలో ఆ పక్కనే ఉన్న బంకులో ఇస్త్రీ చేస్తూ పెద్దమ్మ కనబడింది ఏమమ్మా ఎట్లా ఉన్నావు పెన్షన్ వస్తుందా, ఇస్త్రీ చేయాల్సిందేనా అని పరామర్శించగా నా పెద్ద బిడ్డ జగనన్న పంపేదానికి చేదోడు వాదోడుగా శ్రమ చేయాల్సిందేనయ్యా మా తాతలు తరం నుంచి మేము ఇదే పని చేస్తున్నాం అని అనురాగంతో చెప్పింది. తోపుడు బండ్ల మీద పండ్లు ఫలాలు పెట్టుకుని రోజువారి జీవనము కొనసాగిస్తున్న చిరు వ్యాపారులను ప్రేమతో పలకరించి ఏందన్నా ఎట్లుంది వ్యాపారం రోజువారి పోషణకు సరిపోతుందా కుటుంబం గడుస్తుందా అని అడగగానే స్పందించిన పండ్లు అమ్మేవారు పచ్చి వ్యాపారం అయ్యా పరిస్థితిని బట్టి ఉంటుందన్నారు.

జలదంకిలో శ్రియా రెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- జలదంకి: జలదంకిలో వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోడలు శ్రియా రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పేరుపేరునా పలకరిస్తూ, ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, నాయకులు తిప్పారెడ్డి ఇందిరమ్మ, ఇస్కా లక్ష్మీ ప్రసన్న, ఒంటేరు రామచంద్రారెడ్డి, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, కోర్సపాటి రామిరెడ్డి, సయ్యద్ ఖాజా రహంతుల్లా, సురే శేషారెడ్డి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మండల కార్యాలయంలో

సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- రాపూరు:రాపూరు లోని మండల కార్యాలయ సమావేశ హాలులో ఎంపిడిఓ గంగయ్య, అధ్యర్యంలో ఎంఆర్ఓ జడ్పిటిసి చిగురు పాటి ప్రసన్న ఎంపిపి ప్రసన్న, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయీద్, పాల్గొన్న సాధారణ సర్వసభ్య సమావేశంలో రాపూరు మండల వివిధ శా ఖల అధికారులు,సర్పంచ్ లు, ఎంపి టిసిలు, పంచాయతీ కార్యాదర్శు లతో జరిగింది. ఎంపిడిఓ గంగయ్య మాట్లాడుతూ ఎన్నికోడ్ అమలులో వున్న కారణంగా ఈ సమావేశంలో ఎలాంటి కొత్త నిర్ణయాలు తీర్మానం చెయ్యకుండా, వైద్య, తాగునీటి సమస్య పై సమీక్ష సమావేశం జరిగింది.

డబ్బులకోసం అడ్డదారులు తొక్కాల్సిన అవసరమా నాన్నకి లేదు

- నారాయణ కుమార్తె సింధూర

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మాటల మనిషి కాదని ఆయన చెప్పింది చేస్తారని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర తెలిపారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆమె సోమవారం నెల్లూరు నగరం45వ డివిజన్ విజయమహల్ రైల్వే గేట్ సెంటర్ తదితర ప్రాంతాల్లో మహిళాశక్తి టీం, టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో అభివృద్ధి చేశారని అదే విధంగా రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకు వచ్చారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసితమ తండ్రినిఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు.

వలసల జోరు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు మండలం చాకిచెర్ల గ్రామానికి చెందిన సన్నెబోయిన శివరామయ్య, రామకోటయ్య, సుబ్బారావు, బాలకృష్ణ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామపార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, పార్టీ నాయకులు చాతల భాస్కర్, మిరియం భాస్కర్, ఎండేటి శ్రీను, సుదర్శి సాంబయ్య ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు పొడపాటి సుధాకర్, మట్టెపు రామకృష్ణయ్య, సుబ్బారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మేకపాటి విక్రమ్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర -నెల్లూరు: మండలం లోని కంపసముద్రం పంచాయతీ పరిధిలో మండల యువత అధ్యక్షులు చంద్ర.నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఆత్మకూరు శాసనసభ అభ్యర్థి మేకపాటి.విక్రమ్ రెడ్డి,నెల్లూరు లోకసభ అభ్యర్థి వేణుంభాక.విజయసాయిరెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు.వైస్సార్సీపీ పార్టీకి రెండు ఓట్లు వేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామని ప్రజలను అభ్యర్థించారు.

పోలింగ్‌కు ముందే సిటీలో వైసీపీ ఖాళీ : నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరులోఎన్నికలకు ముందే వైసీపీ ఖాళీ కాబోతోంది సీఎం జగన్అవినీతి, నియంత పోకడలు,స్థానికంగా వైసీపీ శ్రేణులకుగుర్తింపులేకపోవడంవిసుగు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ కూటమిలోకి భారీగా తరలి వస్తున్నారు. వైసీపీలో తగిన గుర్తింపు లేక, అధికార పార్టీ నేతల అరాచకాలు తాళలేక యువతతో సహాఅన్ని వర్గాల ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ సంయుక్త కూటమిలోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. రోజురోజుకు నెల్లూరు సిటీలో కూటమి అభ్యర్థుల సమక్షంలో పార్టీలో విపరీతంగా చేరుతుండడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం అని నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ నారాయణ అన్నారు. నెల్లూరు గోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం డాక్టర్ పొంగూరు నారాయణ, అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గ పరిధిలోని పలువురు భారీగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ నారాయణ, అబ్దుల్ అజీజ్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నెల్లూరులో వైసీపీ దుకాణం ఖాళీ అవుతోందని ఎద్దేవాచేశారు. అహంకారంతో రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారని విమర్శించారు. జగన్ విధానాలు నచ్చకే స్వంత ఎంపీలు, ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసే పరిస్థితికి వచ్చారని చెప్పారు. వైసీపీ ప్రజా వ్యతిరేక పాలనకు చెరికలే నిదర్శనమనితెలిపారు. గడపగడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీకి ప్రచారం చేయాలని తెలుగుదేశం కూటమి అభ్యర్థుల గెలుపుకోసంప్రచారం చేయాలని నారాయణ కోరారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి: బిజెపి

విశాలాంధ్ర–రాపూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగు దేశం, బిజెపి జనసేన ఎన్‌డిఏ కూటమి అభ్యర్థు లను గెలిపించా లని రాపూరు మండల స్థానికులు, గిలక పాడు సర్పంచ్ భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఎఫ్‌పిఓ సెల్ కన్వీనర్ కేత అమర్నాథ్ రెడ్డి వారి స్వగ్రామం మైన గిలకపాడు పంచాయతీ పరిధిలో బిజెపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి తిక్కమనేని వేంకటరత్నం, మండల అధ్యక్షులు దూడల పెంచల య్య, మహిళా మోర్చ ఉపా ధ్యక్షురా లు కృపావతి,వెలికింటి ప్రదీప్ రెడ్డి, నాయకులతో ఎన్డియె కూటమి లోని వేంకటగిరి నియోజక వర్గ టిడిపి ఎంఎల్ అభ్యర్థిగా కురు గొండ్ల రామకృష్ణను సైకిల్ గుర్తు పై, తిరుపతి జిల్లా పార్ల మెంట్ బిజెపి అభ్యర్థిగా డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌ను కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, గెలుపుకోసం ముఖ్యమైన నాయకులతో సమావేశమై, పంచాయతీ పరిధిలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ అలాగే ఎన్డీ ఏ కూటమి వలన జరిగే అభివృద్ధి గురించి తెలియజేసి ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని, తిరుపతి పార్ల మెంట్ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ ను,వేంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా కురుగొండ్ల రామకృష్ణ ను గెలిపించాలని, ఇంటింటా ప్రచారం చెసారు.

మహిళలఆర్థిక స్వావలంబనే జగన్ లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మహిళలు ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేలా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని పార్టీ యువనేత, నెల్లూరు వైఎస్సార్సీపీ లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు నగరంలో సోమవారం టైలరింగ్, బ్యూటీషియన్, ఇతర కోర్సుల్లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం, ముఖాముఖి కార్యక్రమంలో తల్లి సునంద రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారిని ఆర్థిక చేయూత అందిస్తున్నారని అన్నారు. వైఎస్సార్సీపీ ఓటువేసి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రినిచేసుకోవాలనికోరారు. నెల్లూరు ఎంపీగా తన తండ్రి విజయసాయిరెడ్డిని, సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కోప్షన్ కార్పొరేటర్ సయ్యద్ మొబీనా, వైఎస్సార్సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, రాష్ట్ర కార్యదర్శి హిమబిందు,పార్టీ నేతలుమాధవి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వలసలతో బుచ్చి మండలం ఖాళీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : బుచ్చిరెడ్డిపాళెం మండల వ్యవసాయ మార్కెటింగ్ కమిటి ఛైర్మన్ జొన్నవాడ ప్రసాద్ వైసిపి టాటా చెప్పేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. సూరా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి కోవూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అలాగే అరుంధతి వాడ యువత కూడా తెలుగుదేశం పార్టీలో చేరడంతో ప్రశాంతి రెడ్డి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జొన్నవాడ ప్రసాద్ మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే నెల్లూరు ఎంపీ అభ్యర్థులైన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల విజయమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

మండలంలో వైసీపీకి భారీ షాక్

విశాలాంధ్ర–ఉదయగిరి: ఉదయగిరి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గంగుల వారి చెరువు పల్లి గ్రామ సీనియర్ నాయకులు అనంతశెట్టి ఏడుకొండలు, సర్పంచ్ బి బాల కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ పాపిశెట్టి సుబ్బరాయుడు సారథ్యంలో గంగుల వారి చెరువు పల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీడి మండల కన్వీనర్ బయన్న సారథ్యంలో టిడిపిలో చేరారు. అదేవిధంగా నేలటూరు పెంచ్యాల లక్ష్మీనారాయణ ఆయన అనుచరులు 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ వింజమూరు మండల కేంద్రంలోని ప్రధాన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పార్టీ లోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నాయకత్వాన్ని బలపరిచేందుకు వైసిపి వీడి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. గత 40 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని రెండు పర్యాయాలు తెలుగుదేశం హయాం లోనే ఉదయగిరి అభివృద్ధి జరిగిందని అందుచేత తెలుగు దేశం పార్టీ వస్తేనే ఉదయగిరి అభివృద్ధి చెందుతుందని వారిని బలపరిచేందుకు పార్టీలో చేరినట్లు తెలిపారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర–గుడ్లూరు: మండలంలోని గుండ్లపాలెం, రాళ్లపాడు గ్రామాల్లో తెలుగుదేశం బిజెపి, జనసేన ఉమ్మడి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో అభివృద్ధి పనులన్నీ తెలుగుదేశం హయాంలో చేసినవేనన్నారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు బొబ్బూరి నాగేశ్వరరావు, గొంది రాము, నరసింహారావు, యనమలమంద రమణయ్య, పాపనబోయిన శ్రీనివాసులు, దశయ్య, గుత్తా మాలకొండయ్య, చెరుకూరి సూర్యనారాయణ వెంకట నరసింహం, ప్రభుదాసు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరోనాప్యాలెస్‌లోపొలిటికల్ ప్రకంపనలు: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : మే 13 తర్వాత తట్టాబుట్టా సర్దేసుకోవాల్సిన పరిస్థితి వచ్చేసిందని మైనింగ్ మాఫియాలో టెన్షన్, కరోనాప్యాలెస్లో పొలిటికల్ ప్రకంపనలు ప్రారంభమయ్యాయని సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అన్నారు. రెండుసార్లు కాకాణిని గెలిపించి నియోజకవర్గాన్ని సర్వనాశనం చేసుకున్నామనే ఆవేదనలో సర్వేపల్లి ప్రజానీకం ఈ సారిఎట్టి పరిస్థితుల్లో పొరపాటు చేయకూడదని, సర్వేపల్లికి జీవితాన్ని అంకితం చేసిన సోమిరెడ్డికి అండగా నిలవాలని నిర్ణయానికి వచ్చారని సోమిరెడ్డి అన్నారు. ముత్తుకూరు మండలం దొరువులపాళెనికి చెందిన తొమ్మిది కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలోకి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆహ్వానం పలికారు. టీడీపీలో చేరిన వారిలో కనుపూరు వెంకయ్య, సుబ్రహ్మణ్యం, కృష్ణయ్య, కొండూరు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్య పరిష్కారానికి మాదీ హామీ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : సోమిరెడ్డి నాయకత్వంలోనే సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి వరకవిపూడి చెరువు పరిధిలో ఐదేళ్లుగా బీళ్లుగా మిగిలిన పొలాలకు మళ్లీ నీరందించే బాధ్యత సోమిరెడ్డి తీసుకుంటా రన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు నాణ్యతతో కూడిన పక్కా ఇళ్లు నిర్మిస్తారు సర్వేపల్లి నియోజకవర్గంలో అక్రమాలు, అరాచకాలకు చరమగీతం పలికి జనరంజక పాలన అందిస్తారని తోటపల్లి గూడూరు మండలం నక్కావారిపాళెంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా డాక్టర్ సోమిరెడ్డి సింధు అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలని పిలుపు నిచ్చారు.

శివయ్య తిరునాళ్ళకు ప్రత్యేక బస్సులు:డిఎం

విశాలాంధ్ర–రాపూరు: దక్కిలి మండలంలోని వెల్లంపల్లిలో వెలసి యున్న శ్రీ పరమ శివుని తిరునాళ్ళు ఈ నెల 28తేది నుండి 30 తేది వరకు జరుగు తిరునాళ్ళకు రాపూరు ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు వేశారని రాపూరు డిపో మేనేజర్ వై అనిల్ కుమార్ తెలియజేసారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ 28 వ తేది 2 బస్సులు 29 వతెది సోమవారం ప్రత్యేకం కావడంతో 7 బస్సు లు 30 వ తేది ఉదయం 10 గంటల వరకు తిరుగు తాయని జన సందోహం వుంటె మరి రెండు బస్సులు అదనంగా తిప్పుతామని డిపో మేనేజర్ తెలి యజేసారు.

ఎస్సీఎస్టీసబ్ ప్లాన్‌ను చంపేశారు: కొప్పుల రాజు

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో కష్టపడి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ రూపకల్పన చేస్తే వైసిపి ప్రభుత్వం తొక్కి వేసిందని నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల రాజు ఆవేదన చెందారు. రైల్వే ఫీడర్స్ రోడ్డు, రంగనాయకులపేట, ప్రాంతాలలో ఆయన మిత్రపక్షలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలు ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందాల్సిన నిధులు పూర్తిగా పక్కదారి పట్టించారని, తద్వారా దళితులకు ఆదివాసీలలో నిరుద్యోగం తాండవిస్తుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తమై తెలుగుదేశానికి వైసీపీకి ఓటువేయకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి చెప్పారు. కొప్పుల రాజు ఎంపీ అభ్యర్థిగా హస్తం గుర్తుకు ఓటు వేయాలని, మిత్రపక్షమైన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనేకమంది మహిళలు నీరాజనాలను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మీడియా ఇంచార్జ్ కే సంజయ్ కుమార్ సుధీర్ కత్తి శ్రీనివాసులు, మోహన్ రావు,శోభన్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ నాయకులు మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెట్టు, మోచర్ల గ్రామాల్లో ఇంటూరి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర–గుడ్లూరు: మండలంలోని మోచర్ల, తెట్టు గ్రామాల్లో నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించగా ముందుగా తమ గ్రామానికి వచ్చిన నాగేశ్వరరావును గుర్రంపై ఊరేగిస్తూ తెట్టు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సుల్తాన్ బీబీ దర్గాలో ఆయన దువాచేసి ఆశీర్వాదం తీసుకున్నారు. మోచర్ల గ్రామంలోనూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెట్టు గ్రామానికి చెందిన షేక్ గౌస్, బుడేసాహెబ్, కత్తుల నరసింహం మోచర్ల గ్రామానికి చెందిన నేలకూరి కొండయ్య, లేళ్లపల్లి కొండయ్య, కుందుర్తి పోతురాజు, నారాయణ, మర్రిబోయిన వెంకటేశ్వర్లు, గొత్తుల మురళి, దారా వెంకట సుబ్బారావు కుటుంబాలు నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దసాని శ్రీను, పార్టీ నాయకులు షేక్ పెదబాబు, షేక్ బాబు, బుజ్జి, సున్నా, మజహర్, సుభాని, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కాలేషా, సుల్తాన్ బాషా, షరీఫ్, సహీద్, దారా వెంకట్రావు, మద్దసాని వెంకటేశ్వర్లు, తలకాయల శేషయ్య, కుందుర్తి రాంబాబు, పచ్చిపాల వినోద్ పాల్గొన్నారు.

సాహిత్యంలో చరిత్ర గతినే మార్చిన శ్రీ శ్రీ :చల్లంచర్ల

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సాహిత్యంలో చరిత్ర గతినే మార్చిన మహోన్నత వ్యక్తి శ్రీశ్రీ అని తెలుగు భాష ఉద్యమ నాయకుడు చలంచర్ల భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం దర్గామిట్ట జడ్పీ బాలికోన్నత పాఠశాలలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ (ప్రొవైడర్స్) వెల్ఫేర్ అసోసియేషన్, జడ్పీ వాకర్స్ అసోసియేషన్ నిర్వహించిన శ్రీశ్రీ114 వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, పేదల కష్టాలను, కన్నీళ్లను తన కవిత్వం రూపంలో ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మానవత మహాకవి శ్రీశ్రీ అని ఆయన పేర్కొన్నారు. అనంతరం శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అనుముల జయప్రకాష్, జడ్పీ వాకర్స్ ఎం.సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, యు.వెంచయ్య, మహబూబ్ బాషా, పీహెచ్ పీ నాయకులు శఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, బి.శంకర్రావు, ఎం.శ్రీధర్ రావు, కె.రామ రాఘవయ్య,ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను రక్షించిన కృష్ణపట్నం పోర్టు అధికారులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మర బోటు సముద్రంలో మరమ్మత్తులకు గురి కావడంతో అందులోని ముగ్గురు మత్స్యకారులను, మరబోటును అదానీ కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం స్థానిక మత్స్యకారులతో కలిసి సురక్షితంగా వారిని ఒడ్డుకు చేరిన సంఘటన సోమవారం తెల్లవారుజామున కృష్ణపట్నం పోర్టు తీరం సమీపంలో జరిగింది. స్థానిక మత్స్యకారుల కథనం మేరకు నిజాంపట్నంకు చెందిన ఓ యజమాని నాగూరు నాగపట్నంలో మర బోటును కొనుగోలు చేసి దానిని నిజాంపట్నం తీసుకుని వచ్చేందుకై ప్రకాశం జిల్లా రామాపురం కు చెందిన సాయి, శ్రీను అనే మత్స్యకారులను నిజాంపట్నంకు చెందిన నాగబాబు అను ముగ్గురు మత్స్యకారులను చెన్నైలోని నాగూరు నాగపట్నంకు పంపారు. వారు ఈనెల 27వ తేదీన మరబోటును సముద్ర మార్గం ద్వారా నిజాంపట్నంకు తీసుకుని వెళుతుండగా ఈనెల 28వ తేదీ రాత్రి 10:30 గంటల సమయంలో ఇంజన్లో సమస్య తల ఎత్తడంతో సముద్రంలోని బోటుకు లంగరు వేశారు. అయితే సముద్రంలో తీవ్రంగా వేస్తున్న గాలుల కారణంగా మరబోటు లంగరు నిలవక ఒడ్డుకు కొట్టుకొని వస్తుండగా బోట్‌లోని మత్స్యకారులు ముత్తుకూరు మధుర నగర్ కు చెందిన తమ బంధువులకు ఫోన్ చేసి తాము ప్రమాదంలో ఉన్నామని తమ రక్షించాలని కోరారు. వెంటనే ముత్తుకూరులోని వారి బంధువులు కృష్ణపట్నం పోర్టు యాజమాన్యాన్ని సంప్రదించడంతో అర్ధరాత్రి సమయంలో హెచ్ ఆర్ హెడ్ గణేష్ శర్మ ఆదేశాలతో కృష్ణపట్నం పోర్టు మెరైన్ ఇంచార్జ్ షేక్ జునైద్ తమ మెరైన్ సిబ్బందితోపాటు స్థానిక మత్స్యకారులను, ఒక టగ్ బోటు, ఒక మర బోటు, ఒక చిన్న ఫైబర్ బోర్డులను సముద్రంలోకి పంపి బోటును, ముగ్గురు మత్స్యకారులను సోమవారం తెల్లవారుజామున5 గంటల వరకు శ్రమించి వారిని సురక్షితంగా బోటును, నిజాంపట్నంకు చెందిన మరో బోటు ద్వారా నిజాంపట్నంకు చేర్చారని మధుర నగరకు చెందిన మత్స్యకారులు తెలిపారు. కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం మసకారులను, మరబోడును సురక్షితంగా రక్షించినందుకు స్థానిక మత్స్యకార గ్రామాలు ప్రజలు కోర్టు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

నారాయణకు అర్చకుల ఆశీర్వచనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ఆధ్వర్యంలో నారాయణను కలసి అర్చకులు ఆశీర్వదించారు. గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో అర్చక సమాఖ్య నాయకులు ప్రసాదాచార్యులు, శేషాచార్యులు నాయకత్వంలో అర్చకులు కలిసి సంఘీభావం తెలిపారు. నారాయణ విజయాన్ని కాంక్షిస్తూ వేద ఆశీర్వచనం చేశారు. ఈసందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో అర్చకులపై జరుగుతున్నదాడులు చూస్తున్నానని, తెలుగుదేశం ప్రభుత్వంలో అర్చకుల సమస్యలుపరిష్కరించడమే కాకుండా అర్చకులకురక్షణ కల్పించివారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని, అర్చకుల జీత భత్యాల విషయంలో మంచి నిర్ణయం తీసుకునే విధంగా చంద్రబాబుతో మాట్లాడతానని వారికి హామీ ఇచ్చారు.అదే విధంగా బ్రాహ్మణ కార్పొరేషన్, పునరుద్ధరించి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చక సమాఖ్య నాయకులతో పాటు బ్రాహ్మణ సంఘం నాయకులు అమంచర్ల ప్రభాకర్, నవులూరు శ్రీకృష్ణ, పెనుబర్తి సాయిరాం, పూజిత్

ప్రజాసేవకు రాజకీయాలకు వచ్చాం: వేమిరెడ్డి, కాకర్ల

విశాలాంధ్ర-ఉదయగిరి: ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ స్పష్టం చేశారు. సోమవారం వింజమూరు మండలం బొమ్మలాచెరువు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇరువురి నేతలు మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకుంటే పరిశ్రమలు వస్తాయని ఉపాధి దొరుకుతుందని రాజధాని నిర్మాణం జరుగుతుందని పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని అభివృద్ధి జరుగుతుందని బాబు పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. రాక్షస పాలనను అంతమొందించి సువర్ణ యుగం తీసుకొద్దామని పిలుపునిచ్చారు. కనుక వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మెట్టుకూరు చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సేవ చేసే ఇద్దరు సేవకులు దొరకడం మన అదృష్టం అన్నారు. వారి నాయకత్వాన్ని బలపరిచేందుకు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరినట్లు తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, కాకర్ల సురేష్‌ని గెలిపించుకుంటే వారి నాయకత్వంలో గతంలో ఎన్నడు చూడని అభివృద్ధిని సంక్షేమాన్ని చూడవచ్చు అన్నారు. ఉదయగిరి సస్యశ్యామలం అవుతుందని, అందుచేత వారి నాయకత్వాన్ని బలపరిచేందుకు తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మేకపాటి శాంతకుమారి జనసేన ఉదయగిరి నియోజకవర్గం ఇన్చార్జి కొట్టె వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శులు మన్నేటి వెంకటరెడ్డి బొబ్బూరి వెంగళరావు 8 మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి మండల కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న మోడీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంటు అభ్యర్థి చింతా మోహన్ తెలిపారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముత్తుకూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ వద్ద సర్వేపల్లి కాంగ్రెస్ అభ్యర్థి పూల చంద్రశేఖర్ తో కలిసి కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మూడవ పర్యాయం అధికారాన్ని చేజిక్కించుకోవాలని ఓట్ల కోసం బిజెపి కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పిస్తుందని, అలాగే సుస్థిరమైన పాలన చేస్తుందని అలాంటి పార్టీకి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోని దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం జరిగిందని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలన నిర్వహిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుంపల నాగరాజు, దాసరి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మరియమ్మ కుటుంబానికి సహాయం

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని ఆదిమూర్తిపురం గ్రామంలో హరిజనవాడ చెందిన కేశనపల్లి మరియమ్మ 55సంవత్సరాలు ఆదివారం గుండెపోటు తోటి మరణించారు. ఈ విషయం తెలుసుకొన్న కొండాపురం మండల మాజీ తెలుగుయువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి పరామర్శించి తక్షణ సాయం శాపం కింద 5వేల రూపాయలు ఇచ్చి ఆ కుటుంబానికి అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

నూతన గ్రేడ్ టొయోటా రూమియన్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం)సోమవారం అధికారికంగా టొయోటా రూమియన్ యొక్క కొత్త గ్రేడ్ జివిటి ధరతో పాటు ఇసిఎన్‌జి బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు అధికారకంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జి ఎటి వేరియంట్ దాని సాటిలేని స్థలం సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన, ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియాన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. 11 వేల రూపాయలు రుసుము చెల్లించి ఏదైనా అధీకృత డీలర్ వద్ద కానీ, ఆన్‌లైన్‌లో కానీ వాహనాన్ని బుక్ చేసుకోవచ్చన్నారు. అధునాతన ఫీచర్లు మరియు అసాధారణమైన పనితీరుతో, టొయోటా రూమియన్ అద్భుతమైన యాజమాన్య అనుభవం కోసం వెతుకుతున్న వారికి ప్రాధాన్యత ఎంపికగా మారుతుందని మేము విశ్వసిస్తున్నా మన్నారు.

యువతను ఆకర్షిస్తున్న బుర్రా తనయుడు

విశాలాంధ్ర - ఉలవపాడు :ఎన్నికల నేపథ్యంలో తండ్రి గెలుపు కోసం మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా వెంకట సాయి యువతను ఆకర్షిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉలవపాడు లోని స్థానిక పోలేరమ్మ దేవస్థానం నుండి ప్రచారం సాగించారు. ఈ ప్రచా రంలో యువకులు మరియు వైసీపీ శ్రేణులు బుర్రా బంధువులు పాల్గొన్నారు.

స్టిక్కర్ల కలకలం

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడు లో కొందరు యువకులు ఇంటింటికి వైసీపీ కి చెందిన స్టిక్కర్లు అంటించడం గమనించిన స్థానికులు పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన అధికారులు ఆరా తీయగా విజయవాడ నుండి సుమారు 20 మంది యువకులు డబ్బులకు ఆశ పడి ఎన్నికల నియమావళి ఉల్లంగించించారు.ఈ విషయం స్థానిక ఎంపీడీఓ ఎన్ విజయ పై అధికారులకు తెలిపి వారి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో బుర్ర సతీమణి లక్ష్మీ

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానిక గుడ్లూరు లోని మామిడి చెట్ల వద్ద నుండి మొదలైనఎన్నికల ప్రచారం పాల్గొన్న బుర్ర మధుసూదన్ యాదవ్ సతీమణి లక్ష్మీ, కుమారుడు లక్ష్మి నారాయణ గ్రామంలో గడపగడపకు తిరిగి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి తన తండ్రి బుర్ర మధుసూదన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయే ఎలక్షన్‌లో ప్రతి ఒక్కరూ జగనన్నకు సపోర్ట్‌గా ఉండాలని, అలాగే రానున్న ఎలక్షన్‌ల్లో ఎంపీ అభ్యర్థి గా విజయ సాయి రెడ్డి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి ఐనా తన భర్తను ప్రతి ఒక్కరు ఆశ్వీరదించి ఫ్యాన్ గుర్తు కు ఓట్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల కన్వీనర్ కావులూరి కృష్ణ యాదవ్, గుడ్లూరు మండల ఎంపీపీ పులి రమేష్, సర్పంచ్ పాలకుర్తి శంకర్ ,గుడ్లూరు మండలం జడ్పీటీసి సభ్యులు కోర్సుపాటి బాపిరెడ్డి, గుడ్లూరు మండల జెసిఎస్ కన్వీనర్ గాజుల కిషోర్,,బిల్లా రమణయ్య,, చిట్యాల రవి,గొర్ల రమేష్, మాధవరెడ్డి,,కావులూరి అశోక్ , చిట్యాల సురేష్ , కావులూరి సుబ్బరాయుడు, కావులూరి మధుబాబు, కాట్రగడ్డ వెంకట్రావు,గుడ్లూరు మండల సర్పంచ్లు ఎంపిటీసీ సభ్యులు, గుడ్లూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు